విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
15-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 09
సంచిక: 217

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# ఇక ప్రక్షాళన!

### గులాబీ పార్టీలో భారీ చేర్పులు

### ఉద్యమ సమయంలో ఉన్నవారికి ప్రాధాన్యం

### పార్టీ కార్యవర్గాల్లో కీలక మార్పులు

బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది. వరుసగా ఎన్నికల్లో ఓటములు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న గడ్డు పరిస్థితులకు ప్రధాన కారణం పార్టీలో పని చేసే వారిని పక్కన పెట్టడమే. గత పదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన చాలామందిని నాయకత్వం పక్కన పెట్టింది. దాని ప్రభావం మొన్నటి ఎన్నికల్లో కనిపించింది. పార్టీ అస్తిత్వానికే ఉనికి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల్లో తప్పులను సరిదిద్దుకొని ముందుకు సాగాలని బిఆర్ఎస్ నాయకత్వం బలమైన నిర్ణయానికి వచ్చింది.

**హైదరాబాద్, ప్రభాత సూర్య** :బంగారు తెలంగాణ అంటూ.. తెలంగాణ వచ్చిన వరకు ఉద్యమ తెలంగాణ అన్న నినాదం ఇచ్చింది గులాబీ పార్టీ. కానీ అధికారంలోకి వచ్చాక బంగారు తెలంగాణ అంటూ కొత్త నినాదం అందుకుంది. ఈ క్రమంలో ఉద్యమ సమయంలో పార్టీకి అండదండగా ఉన్న కార్యకర్తలను, క్షేత్రస్థాయి నాయకులను కూడా విస్మరించారు.

# మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు



### మహిళా బిల్లులను తక్షణమే అమలు చేయాలి

### డీ లిమిటేషన్‌పై విస్తృత చర్చ జరపాలి

### ప్రధాని మోడీకి సిఎం రేవంత్ బహిరంగ లేఖ

**హైదరాబాద్,పభాత సూర్య** :మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న వేళ.. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ప్రధాని మోదీకి బహిరంగ

## దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

- బలమైన దేశంగా ఎదగడానికి బాబా సాహెబ్ కృషి
- తెలంగాణలో దళితులు అభ్యున్నతికి పెద్దపీట
- దళితబిడ్డలు ఉన్నత పదవుల్లో ఉంటే ఓర్వలేకపోతున్నారు
- ప్రస్తుత డీలిమిటేషన్‌తో తెలంగాణకు తీరని అన్యాయం
- అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

చట్టసభల్లో వారి ఉనికి చాటేందుకు అవకాశం

దేశ మహిళలకు లేఖలో ప్రధాని మోడీ వెల్లడి



2లో

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలుడు

10 మంది కార్మికులు మృత్యువాత

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

కొత్త సిఎంగా బిజెపికి చెందిన సమ్రాట్ చౌధరీ ఎంపిక

నేడు ప్రమాణ స్వీకారం





## క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

### తొలి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీ సెంటర్‌కు శ్రీకారం

### భవిష్యత్‌లో కీలక శక్తిగా మారనుందన్న చంద్రబాబు

**అమరావతి,పభాత సూర్య :** రేపటి ప్రపంచాన్ని శాసించే టెక్నాలజీకి కేంద్రంగా అమరావతి సాంకేతిక రంగం సంబంధించి మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. ప్రపంచ క్వాంటం దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతదేశంలో మొట్టమొదటి క్వాంటం రిఫరెన్స్ ఫెసిలిటీని సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశంలోనే తొలి క్వాంటం ఫెసిలిటీ సెంటర్‌ను సిఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం వర్సిటీ, గన్నవరం మేధాటవర్స్‌లో ఏర్పాటు చేసిన క్వాంటం టెస్ట్‌బెడ్స్‌ను ఎస్ఆర్ఎం వర్సిటీ నుంచి ముఖ్యమంత్రి ప్రారంభించారు. 1ఎస్, 1క్యూ క్వాంటం

మిగతా 2లో

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

### లక్ష్మణ్ వలసపోయరాని విమర్శలా

### ఇందిర,రాహుల్, ప్రియాంక ఎక్కడ పోయారు

### ఉత్తరాది, దక్షిణాది అంటూ విభేదాలు సృష్టిస్తారా

### రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,పభాత సూర్య** :తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డి బంట్రోతు పోస్ట్ దొరకదని అంటున్నారని..

మిగతా 2లో



## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

### గురుకులాల్లో రణ మృదంగం మోగుతోంది

### అంబేడ్కర్ జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,పభాత సూర్య :** బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

- రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రజాప్రభుత్వం
- రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రతిపక్షాలు
- విపక్షాల తీరుపై మండిపడ్డ భట్టి విక్రమార్క



## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

### ఆయన రాజ్యాంగంతో ఐక్యంగా దేశం అభివృద్ధి

### జయంతి వేడుకల్లో మాజీమంత్రి హరీశ్ రావు



**సిద్దిపేట,పభాత సూర్య :** ప్రపంచంలోనే భారత్ అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఉందంటే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి వల్లేనని ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. ప్రస్తుతం చాలా దేశాలు ముక్కలవుతున్నాయని, అంతర్గత యుద్ధాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భారతదేశంలో 28 రాష్ట్రాలు

మిగతా 2లో

# దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లు

హైదరాబాద్,ఏప్రిల్14(ఆర్ఎన్ఎ):దేశానికి గాంధీ, అంబేడ్కర్ రెండు కళ్లలాంటి వారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.స్వాతంత్య్ర పోరాటంలో మహాత్మా గాంధీ పాత్ర ఎంత ఉందో.. దేశాభివృద్ధిలో అంబేడ్కర్ పాత్ర అంతే ఉందన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. ఆ ఇదకదరు మహానుభావులు దేశానికి రెండు కళ్లలాంటి వారని అన్నారు. రక్తం చిందకుండా యుద్ధం గెలవచ్చని గాంధీ నిరూపించారు. బలమైన దేశంగా భారత్ ఎదగడానికి అంబేడ్కర్ కృషి చేశారు. ప్రజల కలలు సాకారం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్రను ఎవరూ మర్చిపోలేరని సీఎం తెలిపారు. గత ప్రభుత్వ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ కేబినెట్‌లో దళితులకు ప్రాధాన్యం ఇచ్చామ న్నారు. దళిత బిడ్డ బడ్జెట్ ప్రవేశపెడితే చూడలేకపోతున్నారంటూ విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్కకు సీఎల్పీ నేత హోదాను తొలగించేలా కుట్రలు జరిగాయని సీఎం రేవంత్ ఆరోపించారు. ఎస్సీ నాయకుడు స్పీకర్‌గా, ఆర్థిక మంత్రిగా ఉండకూడదా అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎనాడైనా డైట్ ఛార్జీలు పెంచారా అని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కడితే ఓర్వలేక పోతున్నారంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్తు మారుతుందని తెలిపారు. ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక 67వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామన్నారు. 67వేల ఉద్యోగాల్లో 87శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే వచ్చాయని వెల్లడించారు. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం వ్యాఖ్యానించారు. ఆనాడు చేసిన అప్పులు చెల్లిస్తూ.. తప్పులు సరిదిద్దుతూ పాలన కొనసాగిస్తున్నామని వివరించారు. మహిళా రిజర్వేషన్లు, సీట్ల పెంపుపై కేంద్రం గందరగోళం సృష్టిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. 50 శాతం జనాభా ఆధారంగా.. మరో 50 శాతం జీఎస్‌డీపీ ఆధారంగా హైబ్రిడ్ మోడల్‌లో డీలిమిటేషన్ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం లభించిందని.. కానీ లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాన అవకాశాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడపవచ్చని అంబేడ్కర్ మార్గదర్శనం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య కోసం గతంలో లేని విధంగా చర్యలు చేపట్టాం. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానంతో పిల్లల భవిష్యత్ మారుతుంది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్, పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. గతంలో చేసిన అప్పులు, తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నాం. పదేళ్ల విధ్వంసం.. వందేళ్ల నష్టానికి దారి తీసిందని సీఎం అన్నారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళా రిజర్వేషన్ బిల్లు రాజ్యసభలో ఆమోదం పొందింది. ఈ బిల్లును లోక్‌సభలో కొన్ని పార్టీలు అడ్డుకున్నాయి. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణాదిన కుటుంబ నియంత్రణ వల్ల జనాభా తగ్గి సీట్లు కోల్పోయే పరిస్థితి.

## వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు

**న్యూఢిల్లీ,పభాత సూర్య :**రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి మహిళల రిజర్వేషన్లు అమలవుతాయని, దీంతో మన రాజ్యాంగం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన దేశ మహిళలకు ఓ లేఖ రాసి దాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం పలు రంగాల్లో మహిళలు ముందంజలో ఉన్నారు. అదేవిధంగా చట్ట సభల్లోనూ వారి ఉనికిని చాటేందుకే ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలుపెట్టాం. పార్లమెంట్‌లో ఏప్రిల్ 16 నుంచి జరగనున్న మూడు రోజుల సమావేశాల్లో 'నారీ శక్తి వందనం అధినియమ్' బిల్లులో సవరణలు ప్రవేశపెడతాం. దీనిపై ఏమాత్రం ఆలస్యం జరిగినా అది భారతదేశ మహిళలకు అన్యాయం చేసినట్టే. 2029 లోక్‌సభ ఎన్నికల సమయానికి మహిళల రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని అంటూ దేశ మహిళలకు రాసిన లేఖలో మోదీ పేర్కొన్నారు. భారతదేశ కుమార్తెలు వారి హక్కుల కోసం జీవితాంతం వేచి చూడటం సబబు కాదు. చట్టసభల్లో వారి గొంతుకను గట్టిగా వినిపించే సమయం వచ్చింది. దీంతో ప్రజాస్వామ్యం కూడా దృఢంగా మారనుంది. జరగబోయే పార్లమెంట్ సమావేశానికి, రాజ్యాంగ సవరణ ఆమోదం కోసం, దేశం నలుమూలలా ఉన్న కోట్లాది మంది మహిళల ఆశీస్సులు కోరుకుంటున్నాను. మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖ రాసి పార్లమెంట్ సభల్లో పాల్గొనాలని వారిని కోరండి' అని మోదీ ఆ లేఖలో రాసుకొచ్చారు. 2023 పార్లమెంటు సమావేశాల్లో నారీ శక్తి వందనం అధినియమ్' రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టారు. చట్ట సభల్లో మహిళల రిజర్వేషన్లకు సంబంధించిన ఈ బిల్లులో సవరణలు జరుగుతున్నాయి. లోక్‌సభలో 1/3 వంతు సీట్లను మహిళలకు కేటాయించాలని నిర్ణయించారు. అంటే మొత్తం 816 లోక్‌సభ స్థానాల్లో మహిళలకు దాదాపు 273 సీట్లను కేటాయించేలా చట్టంలో సవరణలు చేయనున్నారు.

## దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య పార్టీ కాంగ్రెస్

**ఖమ్మం,పభాత సూర్య :**దేశంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజకీయ పార్టీ కాంగ్రెస్‌లో మనమంతా పని చేయటం అదృష్టమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఈ దేశానికి కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందని ఉద్ఘాటించారు. దేశంలో ఏ పార్టీకి ఇంతటి ఘన చరిత్ర లేదని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నూతన కమిటీ బాధ్యతల స్వీకార కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, రాందాస్ నాయక్ హాజరయ్యారు. అలాగే, అంబేడ్కర్ 135వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని జడ్పీ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి భట్టి విక్రమార్క, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా కాంగ్రెస్ కార్యాయలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. నేడు దేశాన్ని ఏలుతున్న బీజేపీ కూడా కాంగ్రెస్ తర్వాతే వచ్చిందని భట్టి విక్రమార్క ప్రస్తావించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తోంటే రైతులకు ఆ మేలు జరగకూడదని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రూ.22,500 కోట్లతో రాష్ట్రంలో ఇళ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని ఆగ్రహించారు.పేదలకు ఇళ్లు దక్కకూడదనే లక్ష్యంతో ప్రతిపక్షాల నేతలు దుర్మార్గమైన మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బలోపేతానికి అందరం ఐక్యంగా కృషిచేద్దామని భట్టి విక్రమార్క సూచించారు. మహిళలకు రూ.57 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. కాంగ్రెస్‌పై ప్రతిపక్షాల నేతలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత పదేళ్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీని కాపాడుకునేందుకు ప్రాణాలు పణంగా పెట్టి పోరాడారని ప్రశంసించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేద్దామని సూచించారు. పార్టీకోసం కష్టపడిన వాళ్లకి తప్పకుండా గుర్తింపు దక్కుతుందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఇక ప్రక్షాళన!

అయితే ఉద్యమ నాయకులను అణచివేశారన్న విమర్శ మొన్నటి ఎన్నికల్లో గట్టిగానే పని చేసింది. ఇప్పుడు కూడా అదే బలంగా వినిపిస్తోంది. అందుకే గులాబీ పార్టీ నాయకత్వం అప్రమత్తం అయ్యింది. పూర్తిస్థాయిలో పార్టీ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తోంది.

**సంస్థాగత నిర్మాణం పై ఫోకస్**

ఏ రాజకీయ పార్టీ కైనా సంస్థాగత బలం ముఖ్యం. ఇప్పుడు ఆ అవసరం బిఆర్ఎస్ పార్టీకి ఏర్పడింది. అందుకే పార్టీ కార్యవర్గాల ఏర్పాటు, సభ్యత్వ నమోదు పై ఫుల్ ఫోకస్ చేసింది. జిల్లాస్థాయి నాయకులను రాష్ట్ర కార్యవర్గంలోకి.. మండల స్థాయి నాయకులకు జిల్లా స్థాయిలో పదవులు ఇచ్చే దిశగా పార్టీ ఆలోచన చేస్తోంది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో ట్రయాంగిల్ ఫైట్ ఉంటుంది. ఆపై కవిత వ్యతిరేక స్వరం వినిపిస్తున్నారు. పైగా ఆమె దూకుడు అంతా గులాబీ పార్టీ పై ఉండనుంది. వీటన్నింటికీ చెప్పాలంటే బలమైన వ్యవస్థ ఇప్పుడు అవసరం. అందుకే దానిపై దృష్టి పెట్టింది గులాబీ పార్టీ నాయకత్వం. పార్టీ జెండా మోసిన వారితో పాటు నమ్ముకున్న వారికి ఎనలేని ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తోంది. వాస్తవానికి బలమైన పునాదులతో ఏర్పడిన పార్టీ తర్వాత బయట పార్టీల నుంచి చేరిన వారికి ప్రాధాన్యం ఇచ్చింది. ముఖ్యంగా ఉద్యమానికి అండగా నిలిచిన వారి విషయంలో ఏకపక్షంగా వ్యవహరించింది బిఆర్ఎస్. దానికి మూల్యం చెల్లించుకుంది కూడా. అందుకే ప్రక్షాళన అనివార్యంగా తేలింది.

**ఆ ముద్రను చెరిపే ప్రయత్నం..**

రాజకీయ ప్రత్యర్థులు బిఆర్ఎస్ పై కుటుంబ పార్టీగా ముద్రవేశారు. ఆపై అవినీతి ఆరోపణలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో పార్టీని ప్రక్షాళన చేయకుంటే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని నాయకత్వానికి తెలుసు. దీనిని దృష్టిలో పెట్టుకొని కేటీఆర్ ప్రక్షాళన దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవుల పంపకం జరగనున్నట్లు సమాచారం.. పార్టీ అనుబంధ రంగాల విస్తరణ, సభ్యత్వ నమోదు తో సరికొత్త రికార్డులను క్రియేట్ చేయాలని చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. ముఖ్యంగా పనిచేసిన వారిని కొనసాగించి.. పనిచేయని వారిని పార్టీ కార్యవర్గాల నుంచి తప్పించాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మొత్తానికైతే గులాబీ పార్టీ వాస్తవాలను గుర్తిస్తుండడం విశేషం.

## క్వాంటమ్ టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

టెస్ట్‌బెడ్స్‌ను సీఎం జాతికి అంకితం చేశారు. దీంతో దేశంలోనే క్వాంటం టెస్ట్ రిఫరెన్స్ ఫెసిలిటీ కలిగిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. దీనికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ సహకారం అందించింది. ఈ కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ సభ్యులు సహా ఐఐటీ ప్రొఫెసర్లు, క్వాంటం రంగ శాస్త్రవేత్తలు, క్వాంటం ఇన్నోవేషన్ స్టార్టప్‌ల ప్రతినిధులు, రీసెర్చ్ స్కాలర్లు, నిపుణులు హాజరయ్యారు. ఎపిలోని వివిధ వర్సిటీలు, కాలేజీల నుంచి వర్చువల్‌గా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల మంది విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని వీక్షించారు. టెక్నాలజీని అర్థం చేసుకుని ప్రోత్సహించే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ దిశగా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని సీఎం చంద్రబాబు ప్రశంసించారు. సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉండటం దేశానికి అదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతి క్వాంటం వ్యాలీ అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, కార్యదర్శి అభయ్ కరాండికర్ లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కేవలం ఎనిమిది నెలల్లోనే ఈ క్వాంటం ఫెసిలిటీలు వాస్తవ రూపం దాల్చడం విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ..క్వాంటం టెక్నాలజీ భవిష్యత్తును నిర్ణయించే కీలక శక్తిగా మారనుందని అన్నారు. పారిశ్రామిక రంగానికి విద్యుత్ ఎంత ముఖ్యమో, డిజిటల్ యుగానికి ఇంటర్నెట్ ఎంత అవసరమో, ఆధునిక ఆవిష్కరణలకు క్వాంటం టెక్నాలజీ కూడా అంతే కీలకమని వివరించారు. ఈ రంగంలో ముందంజలో ఉన్న దేశాలే భవిష్యత్తును శాసించే అవకాశముందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా స్వదేశీ తయారీ క్వాంటం కంప్యూటర్ దేశానికి గర్వకారణమని, అమరావతి క్వాంటం వ్యాలీ రాష్ట్రానికే కాకుండా దేశానికీ ప్రతిష్ఠను తీసుకువస్తుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజలను బంట్రోతుగా చూస్తున్నారా?

ప్రజలను బంట్రోతులుగా చూస్తున్నారా అని ఆగ్రహించారు. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభజన తీసుకొచ్చే విధంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడొద్దని, వాస్తవాలు మాట్లాడాలని సూచించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలకు వ్యతిరేకంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి వితండవాదలు పక్కన పెట్టాలని కిషన్ రెడ్డి హితవు పలికారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ వ్యతిరేకంగా పుట్టిన పార్టీ టీడీపీ అని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవంగా టీడీపీ పుట్టిందని ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల నుంచి ఇద్దరు ఉపరాష్ట్రపతులుగా ఉన్నారని ప్రస్తావించారు. వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా పని చేశారని, తాను ఒక్కడినే మేధావిని అనుకుని అద్దాల మేడలో కూర్చుని సీఎం రేవంత్ రెడ్డి రాళ్లు వేయడం మంచిది కాదని హితవు పలికారు. ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. దేశం మొత్తం ఒకటి కాదా అని ప్రశ్నించారు. లక్ష్మణ్ వలస పోయారని రేవంత్ రెడ్డి అంటున్నారని.. మరి ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఎక్కడి నుంచి పోటీ చేశారని కిషన్ రెడ్డి నిలదీశారు.

## అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం ఘనత కెసిఆర్‌దే

వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. పోరాడితే పోయేదేమీ లేదన్న శ్రీశ్రీ చెప్పిన మాట నిజం అయిందని.. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహానికి సంకెళ్లు వేసి బందీ చేసిందని ఆరోపించారు. ఈసారి బందీ చేస్తే సంకెళ్లు బద్దలు కొడతామని పిలుపు ఇచ్చిన వెంటనే విగ్రహాన్ని ఓపెన్ చేశారని వ్యాఖ్యానించారు. అంబేడ్కర్ తత్వం 'బోధించు, సమీకరించు, పోరాడు'తోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. గురుకులాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గురుకులాల్లో మరణ మృదంగం మోగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంబేడ్కర్‌ను రాజకీయ అవసరాలకు మాత్రమే వాడుకుంటోంది తప్ప.. ఎన్నడూ నిజమైన గౌరవం ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత కాలం అంబేడ్కర్‌కు భారతరత్న ఇవ్వలేదన్నారు.

## మహిళా బిల్లుతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దు

లేఖ రాశారు. మహిళా రిజర్వేషన్లతో డీలిమిటేషన్‌కు ముడిపెట్టవద్దన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పెంపుపై అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కోరారు. జాతీయస్థాయిలో విస్తృత అభిప్రాయ సేకరణ తర్వాతే డీలిమిటేషన్ చేయాలని కోరారు. కీలక నిర్ణయాల్లో రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోవాలి. డీలిమిటేషన్‌పై అన్ని రాష్ట్రాలు, రాజకీయపార్టీల ఏకాభిప్రాయం సాధించాలి. నియోజకవర్గాల పెంపులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేయొద్దు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతిస్తుంది. తక్షణమే ఈ రిజర్వేషన్లు అమలు చేయాలి. పెంచాలనుకుంటున్న 272 లోక్‌సభ సీట్లలో 50 శాతం అంటే..136 ప్రొరేటా(జనాభా ప్రాతిపదికన), మిగిలిన 50శాతం (136 సీట్లు) రాష్ట్రాల స్థూల ఆర్థికవృద్ధి రేటు ఆధారంగా పునర్విభజన చేయాలని రేవంత్‌రెడ్డి తన లేఖలో పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ల అమలును ఆలస్యం చేయకూడదని అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్ తన లేఖలో మహిళా రిజర్వేషన్లకు దేశవ్యాప్తంగా విస్తృత మద్దతు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రాల వారీగా అసెంబ్లీ స్థానాల్లో మహిళా కోటాను తక్షణమే అమలు చేస్తే, దేశమంతా స్వాగతిస్తుందని తెలిపారు. ఈ అంశాన్ని డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ఆందోళనలు వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ చేపడితే.. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందన్నారు. ఈ పక్రియ తాత్కాలికంగా కొన్ని రాజకీయ పార్టీలకు, ముఖ్యంగా బీజేపీకి లాభం చేకూర్చవచ్చుని.. కానీ దీర్ఘకాలంలో దేశానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని తెలిపారు. పార్టీ ప్రయోజనాల కంటే జాతీయ ప్రయోజనాలే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. లోక్‌సభ డీలిమిటేషన్ విషయంలో కేవలం జనాభా నిష్పత్తి ఆధారిత విధానాన్ని కాకుండా.. ఇతర ప్రత్యామ్నాయ నమూనాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను గౌరవిస్తూ జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమగ్ర చర్చలు జరిపి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని మోడీని కోరారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం

**రాయపూర్,పభాత సూర్య :** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు. ఈ ఘటన అకస్మాత్తుగా బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## బీహార్ సిఎం పదవికి నితీశ్ రాజీనామా

**పాట్నా,పభాత సూర్య :**బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ ఎంపికయ్యారు. దాదాపు రెండు దశాబ్దాలు పాటు బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్ మంగళవారం రాజీనామా చేశారు. దీంతో బిహార్‌లో అత్యున్నత పదవిని అధిరోహించనున్న తొలి బీజేపీ నేతగా సమ్రాట్ చౌధరీ నిలిచారు. బిహార్ కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇప్పటివరకు బిహార్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న 57 ఏళ్ల సమ్రాట్ ఓబీసీ వర్గమైన కుష్వాహా కులానికి చెందినవారు. బిహార్‌లోని ఓబీసీ కులాలలో యాదవుల తర్వాత కుష్వాహా వర్గమే అతి పెద్దది ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగిన నితీష్.. కుష్వాహా కులానికి చెందిన వ్యక్తినే తదుపరి సీఎంగా ప్రకటించాలని షరతు విధించినట్టు సమాచారం. నితీష్ సలహా మేరకే బీజేపీ.. సమ్రాట్‌కు సీఎం పీఠం అప్పగించినట్టు తెలుస్తోంది. మధ్యలో కొన్ని సంవత్సరాలు మినహా 2005 నుంచి బీజేపీ, బిహార్ ప్రభుత్వంలో మైనర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. 20 సంవత్సరాల తర్వాత బీజేపీకి చెందిన నేత బిహార్ సీఎం అయ్యారు. 243 మంది సభ్యులున్న బిహార్ అసెంబ్లీలో నితీష్ కుమార్ పార్టీకి 85 మంది ఎమ్మెల్యేలు ఉండగా, బీజేపీకి 89 మంది ఉన్నారు. కాగా, బిహార్ కొత్త సీఎం అయిన సమ్రాట్ చౌధరీ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి . ఆయన మొదట ఆర్జేడీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత జేడీ (యు)లో చేరారు. ఆ తర్వాత బీజేపీలో చేరి కీలక నాయకుడిగా ఎదిగారు. ఈ రకంగా ఆయనకు బిహార్‌లోని మూడు ప్రధాన పార్టీల్లో పని చేసిన అనుభవం ఉంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా కొనసాగిన నితీష్ కుమార్ రాజీనామా చేశారు. పట్నాలో తన చివరి కేబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ముఖ్యమంత్రి పదవి నుంచి నితీష్ వైదొలిగారు.

## భారత ప్రజాస్వామ్య పటిష్టతకు అంబేడ్కర్ కృషి

ఉన్నా దేశం ఒక్కటిగా వర్ధిల్లుతుందన్నారు. అందుకు అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమే కారణమన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలం తడకపల్లిలో బాబాసాహెబ్ విగ్రహాన్ని హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ కొందరివాడు కాదని.. అందరి వాడని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ..'చాలా దేశాలు విడిపోతున్నాయి. అంతర్యుద్ధాలతో సతమతమవుతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఇన్నేళ్లయినా దేశం ఒక్కటిగానే ఉంది. అందుకు అంబేడ్కర్ మహానుభావుడే కారణం. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావడానికి చాలా దశాబ్దాలు పట్టింది. కానీ, మన రాజ్యాంగంలో మహిళలు, పురుషులు, కోటీశ్వరులు, పేదవారనే తేడా లేకుండా అంబేడ్కర్ అందరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్య స్ఫూర్తికి నాంది పలికారని గుర్తు చేశారు.

# ఘనంగాఅపెక్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### ప్రజాసేవయే లక్ష్యంగా కొనసాగుతాం

### ఎ సి టీ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ మాధవ్



**పటాన్‌చెరు: ఏప్రిల్ 14, (ప్రభాత సూర్య ):** పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం లోని అరతి నగర్ కాలనీలో అపెక్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ట్రస్ట్ సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.వేసవి కాలంలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఇంద్రేశం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవనే లక్ష్యంగా తీసుకుని పనిచేస్తున్న ట్రస్ట్ సభ్యులకు అభినందనలు తెలిపారు. సమాజ సేవకు అంకితభావంతో ముందుకు వస్తున్న అడ్వకేట్ మాధవ్ కు తన పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ మాధవ్ మాట్లాడుతూ, మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్ఫూర్తితోనే ఈ సంస్థను స్థాపించామని తెలిపారు. సేవా కార్యక్రమాలే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవలు చేపడతామని చెప్పారు. వేసవి కాలం ముగిసే వరకు చలివేంద్రం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక ప్రజలు మరియు అరతి నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ఐలాపురం నాగరాజ్



**పటాన్ చేరు, ఏప్రిల్ 14, ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గం లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని మంగళవారం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధి వీకర్ సెక్షన్ కాలనీలో గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఐలాపురం నాగరాజు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు రూపుమాపి అందరికీ సమ న్యాయం అందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. నేటితరం యువత అంబేద్కర్ ఆశయాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో..స్థానిక కాంగ్రెస్ నాయకులు ఐలాపురం నాగరాజు, రఘునాయక్,స్వామి,సతీష్ గౌడ్, ఎస్సీ సంఘం అధ్యక్షులు ఉషయ్య,ఉప ఉపాధ్యక్షులు డప్పు నరసింహులు,బాలరాజ్, యూత్ కాంగ్రెస్ లీడర్,పర్శరాములు, ఎరుపుల నాగరాజు, విట్టల్, దాసు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికపై మరొక ఘనత

### ఇంటర్నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ గా డా. పీటర్ నాయక్ లకావత్




**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** ఇంటర్నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సంస్థ అధినేత డా. సి. హెచ్. విజయ్ మోహన్ రావు డా. పీటర్ నాయక్ లకావత్ సామాజిక బాధ్యతా భావాన్ని గుర్తించి అంతర్జాతీయ మానవ హక్కుల వేదికలో ఆయన చురుకైన పాత్రను ప్రశంసించారు.పలు ప్రాంతాల్లో పలుసందర్భాల్లో ప్రజల సమస్యలపై స్పందిస్తూ వారి పక్షాన నిలబడుతున్న డా. పీటర్ నాయక్ లకావత్ విధానం ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డా. పీటర్ నాయక్ లకావత్ సేవలు జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో ఎంతో అవసరమని గుర్తించి సమాజానికి మరింత ప్రభావవంతమైన సేవలు అందించేందుకు ఈ నియామకం చేపట్టినట్లు తెలిపారు.సామాజిక న్యాయం మానవ హక్కుల పరిరక్షణ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తూ దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా విశిష్ట గుర్తింపు పొందిన డా. పీటర్ నాయక్ లకావత్ సంస్థలో గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ ఆపరేషన్స్ గా నియమితులవడం ఒక కీలక మైలురాయిగా నిలిచింది.ఈ ప్రతిష్టాత్మక నియామకం డా.సిహెచ్ విజయ్ మోహన్ రావు ఆమోదంతో డీజీ అండ్ సివోవో డా. ప్రవీణ్ రావు అధికారిక ఉత్తర్వులతో అమల్లోకి వచ్చింది. ఇది డా. పీటర్ నాయక్ లకావత్ సేవలకు నాయకత్వానికి మానవతా విలువలకు లభించిన అంతర్జాతీయ గౌరవంగా భావించబడుతోంది.డా. పీటర్ నాయక్ లకావత్ గారు చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలను అధిగమిస్తూ సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ఆయన జీవన ప్రయాణం అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. ముఖ్యంగా పేదలు అణగారిన వర్గాలు హక్కుల కోసం పోరాడే ప్రజల పక్షాన ఆయన ఎల్లప్పుడూ ధైర్యంగా నిలబడి న్యాయం కోసం కృషి చేస్తున్నారని డా. ప్రవీణ్ రావు గారు పేర్కొన్నారు.ఆయన స్థాపించిన పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా విద్య ఆరోగ్యం పేదలకు ఆర్థిక సహాయం అత్యవసర సేవలు సామాజిక అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. వేలాది మంది జీవితాల్లో మార్పు తీసుకువచ్చేలా ఆయన సేవలు కొనసాగుతున్నాయి. సమాజంలో మానవతా భావాన్ని పెంపొందించడంలో ఆయన పాత్ర విశేషంగా నిలిచింది.అతని సేవలకు గుర్తింపుగా దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయిల్లో అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారు.ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన హై కమిషనర్ డా. సి. హెచ్. విజయమోహన్ రావు డా. సి. హెచ్. ప్రవీణ్ రావు కి డా. పీటర్ నాయక్ లకావత్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా తనకు అప్పగించిన బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వర్తిస్తూ సంస్థ తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని ఆయన పేర్కొన్నారు.మానవత్వం కోసం సేవ చేయడం కేవలం కర్తవ్యం మాత్రమే కాదు, అది ఒక ధర్మం అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తున్న డా. పీటర్ నాయక్ లకావత్ ఈ నియామకం యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తోంది.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం

### బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు సాధిస్తాం





**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెరువు గ్రామంలో ప్రపంచ మేధావి, మహనీయుడు భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, గ్రామంలో జ్ఞాన యాత్ర నిర్వహించారు.అనంతరం గుండు జంగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది.మహనీయులు, మహాత్మ జ్యోతిరావు పూలే, ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు, పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ధోనూరి నర్సిరెడ్డి, గుండు జంగయ్య, సుర్వి దామోదర్, ఉప్పల పెల్లి బాలు మాట్లాడుతూ, ఈ దేశంలో స్వాతంత్రం, రాకముందు, సాంఘిక, ఆర్థిక సమానత్వం కోసం, ఎందరో మహానుభావులు పోరాడారు, అందులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పెరియార్ రామస్వామి, ఎందరో మహనీయులు పోరాడారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత, భారత రాజ్యాంగ రచన కమిటీలో, చైర్మన్ గా ఉండి అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, మన దేశానికి ఒక రాజ్యాంగాన్ని రాయడం జరిగిందని, సామాజిక సమానత్వం కావాలని, కులరహిత సమాజం కావాలని, లౌకిక ప్రజాతంత్ర ఫెడరల్ వ్యవస్థ ఉండాలని, ఒక రాజ్యాంగాన్ని రాసి ఇవ్వడం జరిగింది.ఆ రాజ్యాంగం ద్వారానే హక్కులు వచ్చాయని అన్నారు.అందరికీ ఓటు హక్కు కల్పించాలని, రిజర్వేషన్లు ఉండాలని, రాజ్యాంగంలో పొందుపరిచారు. ఆ ఫలితాలను నేడు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మహిళలు, ఉద్యోగ ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని అన్నారు. భారతదేశంలో ఉన్న పాలకులు, మతోన్మాద ఎజెండాతో, మనుధర్మ సంస్కృతిని ముందుకు తీసుకువస్తూ భారత రాజ్యాంగాన్ని అందులో ఉన్న లౌకిక విలువలను ధ్వంసం చేయాలని చూస్తున్నారు. సకల జనుల రక్షణగా ఉన్న భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్క పౌరునిపై ఉన్నదని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డ్ సభ్యులు సుర్వి లింగస్వామి, 6వ వార్డ్ సభ్యులు గుండు లింగస్వామి, ఏర్పుల రాజేష్, రమేష్, సాయి కుమార్, గుండు లింగన్న, సుర్వి లింగస్వామి, యాదగిరి, గుండు శ్రీనివాస్, రాజు, సుర్వి లింగస్వామి, బాత్క రమేష్, గుండు నరసింహ, సుర్వి చిన్న, శివశంకర్, శ్రీకాంత్, జనిగల యాదయ్య, రాజు, గంగాదేవి బిక్షపతి, తదిరతులు పాల్గొన్నారు.



## చిరుమర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి

**ప్రభాత సూర్య //మాడుగుల పల్లి (ఏప్రిల్ 14) ప్రతినిధి :** మాడుగుల పల్లి మండలం చిరుమర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో కూరెళ్ళ నాగమణి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూరెల్ల నాగమణి గ్రామ వార్డు మెంబర్లు అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూరెళ్ళ నాగమణి మాట్లాడుతూ జ్ఞానమే ఆయుధంగా, పోరాటమే ఊపిరిగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా వెలిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ఘన నివాళులు.""భారత రాజ్యాంగ శిల్పి, నవభారత నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు కోటి ప్రణామాలు." తెలుపుతూ "అంటరానితనంపై సమరం, సమానత్వం కోసం పోరాటం - బాబాసాహెబ్ ఆశయాలే మనకు మార్గదర్శకం. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు."అర్పించిన అనంతరం "చదువుకో, సంఘటితమవ్వు, పోరాడు - అన్న ఆయన పిలుపును స్మరిస్తూ, అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు." తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మాడుగుల పల్లి పత్రిక విలేకరుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జేయంతి



**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 14)ప్రతినిధి :** మాడుగుల పల్లి మండల కేంద్రంలో పత్రిక విలేకరుల ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో విలేకర్లు రవి రాంబాబు సైదులు శ్రీనివాస్ భరత్ సిహెచ్ సైదులు సురేందర్ శ్రవణం జానయ్య తిరుమలేష్ వద్ది రామకృష్ణ దర్శనం శీను నాగరాజు పాల్గొన్నారు

## మాదాపూర్ వార్డు ఆఫీస్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు...



మాదాపూర్ ప్రభాత సూర్య : డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా మాదాపూర్ వార్డు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎస్ఎఫ్ఎ అసోసియేషన్ నాయకులు సయ్యద్, అజారుద్దీన్, అంజలి, సంతోష్ ఘటించి మాట్లాడారు. దేశానికి రాజ్యాంగం అందించిన మహనీయుడు అన్ని వర్గాలకు సమన్యాయం చేసిన గొప్ప మనిషి అని కొనియాడారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గడ్డం శాంతి కుమార్,సంతోష్ శ్రీనివాసరెడ్డి, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు...

మాదాపూర్ ప్రభాత సూర్య : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా ఉమ్మడి మాదాపూర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాలలో ఉమ్మడి మాదాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పార్టీనాయకులు, అంబేద్కర్ గారి అభిమాన సంఘం నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకున్నారు.





## ఘనంగా మహనీయుల జయంతి ఉత్సవాలు

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో దళిత విద్యార్థి యువత ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చిలకరాజు చందన రాజు, స్థానిక ఎస్సై జగన్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి మరియు మహనీయుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు దళిత యువత సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు

## భారతదేశం మరువలేని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి: అనిల్ కుమార్ యాదవ్....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయానికి మార్గదర్శి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మసీద్ బండ గ్రామంలోని విగ్రహానికి పూలమాల వేసినమసుమంజలరిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కోట్లాది పీడిత, అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగునింపిన మహానేత అని కొనియాడారు. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం అనే విలువలను భారత సమాజానికి అందించిన గొప్ప దార్శనికుడిగా అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ గారి కృషి అపారమని, ప్రతి భారతీయుడు గౌరవించే ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయనే పునాది వేశారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో వర్గీకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేశారని అన్నారు. తద్వారా అందరికి సమాన హక్కులు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. దళితుల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు. సభాపతి స్థానాన్ని దళితవర్గానికి కేటాయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ తన చిత్తశుద్ధిని చాటుకుంది అని అన్నారు. 42% రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం పొందామని తెలిపారు.విద్య, హక్కులు, అవకాశాల్లో సమానత్వం సాధించడమే ఆయనకు నిజమైన నివాళి అవుతుందని చెప్పారు.ఈ జయంతి సందర్భంగా మసీద్ బండ లోని మాదిగ శక్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక డీఎస్పీ వెంకటేశ్వర్లు , ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రదీప్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్,మారబోయిన మహేష్ కుమార్ యాదవ్ డివిజన్ సెక్రటరీ ఎండి. అజామ్, ఐవైసీ డివిజన్ ప్రెసిడెంట్ కోడిచర్ల మహేందర్ గోపాల్ , ఎండి ఇమ్రాన్ నాగరాజ్ విజయ్ ఆకాష్ రోహిత్ గౌడ్ లావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బడే సాహెబ్ ప్రమాణ స్వీకారం

**ఖమ్మం(ప్రభాత సూర్య ప్రతినిధి):** ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో తెలంగాణ దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు.టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారం చేయించి నియామక పత్రం అందచేశారు.డిసిసి కమిటీ మొత్తానికి ఈ సందర్భంగా మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్ బందారు నరసింహ రావు మరియు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీమియా బడే సాబ్ ని సన్మానించారు.



# అంబేద్కర్ ఆయుధాలు చట్టబద్ధత నైతికత విజ్ఞానం

### కవి బుక్కా సత్యనారాయణ

**ఖమ్మం ( ప్రభాత సూర్య ప్రతినిధి ):** వేల ఏళ్ల సామాజిక అణిచివేతను వ్యవస్థీకృత అసమానతలను కేవలం తన మేధో శక్తితో సవాలు చేసిన అజయ్యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఖమ్మం కు చెందిన ప్రముఖ అక్కవి బుక్ సత్యనారాయణ అన్నారు. నిన్న కమాన్ జడ్పీ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు. బిఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించిన ఆయన అంటరానితనం అనే సామాజిక వ్యాధికి వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన శక్తివంతమైన బాణం. కేవలం తిరుగుబాటు అంటే విధ్వంసం కాదని అది విజ్ఞానంతో కూడిన పునర్నిర్మానం అది ఆయన నిరూపించారు. చారిత్రక నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో భారత రాజ్యాంగ రచన సాగింది. వ్యక్తిగత స్వేచ్ఛకు పెద్దపీట వేస్తూనే సామాజిక న్యాయం మరియు ఆర్థిక సమానత్వాన్ని మేలవించిన ఆయన సమతుల్య దృక్పథం అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. కార్మికుల పనిగంటలను 12 నుండి 8 గంటలకు తగ్గించడం ద్వారా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఆయన తెచ్చిన సంస్కరణలు నేటికీ పారిశ్రామిక రంగంలో ప్రామాణికంగా నిలుస్తున్నాయి. జాతీయ నేర గణాంకాల సంస్థ ఇతర సామాజిక అధ్యయన నివేదికలు చూపుతున్నట్లుగా సామాజిక అసమానతల అవశేషాలు ఇంకా పూర్తిగా అంతరించిపోలేదు. రాజ్యాంగం



అందించిన హక్కులు న్యాయవ్యవస్థలోని రక్షణలు విద్యా అవకాశాల విస్తరణ ఇవన్నీ అంబేద్కర్ ఆలోచనల ప్రత్యక్ష ఫలితాలు. సాంకేతిక యుగంలో కూడా సామాజిక న్యాయం సమాన అవకాశాలు మానవ గౌరవం వంటి అంశాలు చర్చలో నిలవడం ఆయన ఆలోచనల సమకాలీనతను స్పష్టం చేస్తుంది.వ్యవస్థలను ధ్వంసం చేయడం కాదు వాటిని సరిదిద్దడం అదే అంబేద్కర్ మార్గం. చట్టబద్ధత నైతికత విజ్ఞానం ఈ మూడు ఆయుధాలతో చేసిన పోరాటం యుగాలను దాటే శక్తి కలిగింది. నేటి భారతం ఎదుగుతున్న ప్రతి అడుగులోనూ ఆయన మేధస్సు ప్రతిధ్వనిస్తుంది. తిరుగుబాటు అంటే అల్లర్లు, కాదు, అది అవగాహనతో కూడిన మార్పు అదే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన శాశ్వత సత్యం అని ప్రముఖ కవి రచయిత డాక్టర్ బుక్కా సత్యనారాయణ నంది అవార్డు గ్రహీత సామాజిక సేవకులు వికాస వేదిక గౌరవాధ్యక్షులు ఖమ్మం వారు అంబేద్కర్ ఆలోచనల నుంచి ప్రేరణ ఎంతో పొందామని జడ్పీ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉద్యోగ సంఘాలు రిటైర్ ఉద్యోగుల సంఘాలు కవులు రచయితలు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

### మర్రిగూడ మండలశీలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మర్రిగూడ ఏప్రిల్ 14 ప్రభాత సూర్య:** మర్రిగూడ మండలంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఇందుర్తి మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమం ఇందుర్తి గ్రామం నుండి శివన్నగూడెశీ , సరంపేట మీదుగా మర్రిగూడ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ గారు మరియు మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య మరియు మరియు శివన్నగూడెం సర్పంచ్ రాపోలు గిరి అన్ని గ్రామాల సర్పంచ్ లు హాజరై ర్యాలీ లో పాల్గొనడం జరిగింది... మొదటగా అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పంజలి ఘటించడం జరిగింది....అనంతరం ఇందుర్తి మరియు శివన్నగూడెం మరియు సరంపేట మరియు మర్రిగూడ బస్ స్టాప్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహంనకు గ్రామ పెద్దలు, మరియు గ్రామ సెక్రటరీలు పాలక వర్గం సభ్యులు,మర్రిగూడ యస్ ఐ, గ్రామ యువకులు మరియు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, అందరితో కలిసి పూలమాల వేసి నివాళి అర్పిస్తూ పుష్పంజలి ఘటించి జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది... సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం, అనే మహత్తర విలువలను మన రాజ్యాంగం ద్వారా అందించిన మహనీయుడని గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, మేధావులు కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారు చూపిన మార్గం సమాజానికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేస్తూనే ఉంటుందని పేర్కొన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా అందరికీ సమాన అవకాశాలు కల్పించే



సమాజ నిర్మాణం కోసం మనమంతా కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ గారి స్ఫూర్తితో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు....మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ గారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత, జ్ఞాన శిఖరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా మర్రిగూడ మండలంలోని మొదటగా యరగశీడ్లపల్లి మరియు మర్రిగూడ బస్టాండ్ వద్ద మరియు ఇందుర్తి, మరియు శివన్నగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అని భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలబెట్టిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ గారు. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతో పాటు, మహిళా సాధికారతకు మరియు కార్మికుల హక్కుల పరిరక్షణకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయం.అని ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. తెలంగాణలోని మన ఇందిరమ్మ ప్రభుత్వం అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగానే ముందుకు సాగుతోంది. సామాజిక న్యాయమే లక్ష్యంగా దేశంలోనే తొలిసారిగా మనం చేపట్టిన కుల గణన ద్వారా వనరులు మరియు అవకాశాలను జనాభా ప్రాతిపదికన అందరికీ సమానంగా పంపిణీ చేసేందుకు కట్టుబడి ఉన్నాం.రాజ్యాంగ పరిరక్షణలో మరియు మానవ హక్కుల సాధనలో మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది.ఈ కార్యక్రమం అనంతరం మర్రిగూడ మండలం లో అంబేద్కర్ మహనీయులు ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో బ్లడ్ క్యాంపు నిర్వహించడం జరిగింది...ఈ బ్లడ్ క్యాంపు లో మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ గారు, మరియు మర్రిగూడ ౦ఆ మునగాల కృష్ణారెడ్డి,సర్పంచ్ పాదం రవి, కళ్లెట్ల లింగయ్య, మరియు వీరమళ్ళ లోకేష్, మరియు మాజీ సర్పంచ్ జంగిలి రవి, మరియు మండలం నాయకులు, సిలువేరు యాదయ్య, ఆకారపు శ్రీనివాస్,గ్యార వెంకటేష్,తదితరులు బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది.... అంబేద్కర్ గారి స్ఫూర్తితో ముందుకు నడవాలనీ ఆశయాలను కొనసాగించాలని కొనియాడారు....

.



## ఆలేరు పట్టణంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించిన కుమ్మరి సంఘం...

ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత, మహనీయ సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని కుమ్మరి సంఘం ఆలేరు మండలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ ప్రతిపాదించిన సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ సిద్ధాంతాలు దేశ నిర్మాణానికి పునాది రాళ్లుగా నిలిచాయని తెలిపారు. బలహీన వర్గాల అభ్యున్నతి, సమాన అవకాశాలు కల్పించడంలో అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేశ్వర్, మీడియా విభాగం అధ్యక్షులు గంగాధరి శ్రావణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి జివిలికపల్లి సత్యనారాయణ, నాయకులు కొరుటూరి నరసింహులు, కొరటూరి బాల్ రాజ్, గంగాధరి సత్తయ్య, కొరుటూరి సిద్ధులు, గంగాధరి సాయికిరణ్, తరిగొప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు..

**ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . అంబేద్కర్



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బీజానబాలమణి భాస్కర్. కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి , కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్,వానరసి మరియమ్మ మార్కు బిజన కళ్యాణి మధు, యాట శివ, పాశికంటి సంపత్, పస్తశీ ఆంజనేయులు, మల్లెల సరిత శ్రీకాంత్, జూకంటి సంపత్, జెట్ట నీరజ సిద్ధులు మరియు మేనేజర్ జగన్ మోహన్, మున్సిపల్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, బీసీ లంత ఏకమై ఓట్లు వేసుకున్నప్పుడే డాక్టర్ బీ. ఆర్ అంబేద్కర్ కు అసలైన నివాళి

## బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్





**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 14)ప్రతినిధి :** భారతరాజ్యంగా నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 135..వ జయంతి సందర్భంగా ఆయన సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన దేవుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మనందరికీ దశా దిశా నిర్దేశం దారి చూపిన మహానుభావుడు, నవభారత స్వప్నికుడు, ప్రపంచ మేధావి, న్యాయవాది, సంఘసంస్కర్త భారతరత్న అద్భుతమైన రచయిత తిరుగులేని ఉద్యమకారుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135.వ జయంతి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ ఆధ్వర్యంలో స్థానిక మిర్యాలగూడ పట్టణంలో స్థానిక బీసీ బాలికల వసతి గృహంలో మరియు బీసీ బాలుర వసతి గృహంలో మరియు గ్రంధాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పూలమాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ నేత బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మాట్లాడుతూ, 1947 లోనే స్వాతంత్రం వచ్చిందని సంబరాలలో మునిగితేలం కానీ దేశాన్ని ఎలా ముందుకు నడిపించారో తెలియని పరిస్థితి అప్పుడే మన ఒక వెలుగులాగా కనిపించిన వ్యక్తి మన భీమ్ రాంజీ అంబే వాడేకర్ మన రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆయన రాసిన రాజ్యాంగం వల్ల దేశం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంది అని అన్నారు,భవిష్యత్తులో హక్కులు ఉద్యోగాల వల్ల సమస్యలు వస్తాయని గ్రహించి ఆనాడే ఆర్టికల్ 3 ద్వారా చిన్న రాష్ట్రాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందు చూపుతో ఆలోచించిన దార్శనికుడు అణగారిన వర్గాల వారు అభివృద్ధి చెందాలని వారికి రాజ్యాంగ హక్కులు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశంలో నిరుపేదలుగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు భారతదేశంలోని సర్వ సమాన సమానత్వాలు కొరకు వివక్ష లేని సమాజం కొరకు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు భారత రాజ్యాంగం ద్వారా సమానత్వం స్వేచ్ఛ నెలకొల్పినటువంటి ఘనుడు అని అన్నారు ముఖ్యంగా యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి అన్నారు ఎంత ఎక్కువ కాలం బతికేమన్నది కాదు ఎంత గొప్పగా బతికామన్నది ముఖ్యం నీకోసం జీవిస్తే నీలోనే నీ జీవిస్తావు జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు ఇప్పటికైనా బడుగు బలహీన అన్నగారిన వర్గాలందరూ బహుజన రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్నతనం నుంచి అంటరానితనం వంటి ఎన్నో అవమానాలను ఎదుర్కొని భవిష్యత్తులో నా జాతి బిడ్డలకు ఇలాంటివి జరగవద్దని తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని అని అన్నారు ఆయన రాసిన రాజ్యాంగంలోని బడుగుల జీవితాల్లో వెలుగులు నిండాయని మహనీయుల జయంతి,వర్ధంతుల సందర్భంగా దండాలు చేసి మర్చిపోకుండా ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీలకు అతీతంగా ఎస్సీ, ఎస్టీ మైనార్టీ బీసీలంతా ఐక్యమై ఓట్లు వేసుకొని రాజ్యాధికారం సాధించినప్పుడే అంబేద్కర్ కు అసలైన నివాళి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135.వ జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో::బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల సుధాకర్ రజక, బీసీ యువజన పట్టణ నాయకులు సత్య ప్రకాష్ నాయుడు, బీసీ బాలికల వసతి గృహ వార్డెన్ మంజుల మేడమ్,బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్,బీసీ సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి బంటు సైదులు ముదిరాజ్, శ్రీవాణి, దుర్గా, వెన్నెల, స్వాతి, సంజన, శ్రీజ, మోక్ష, నాగయ్య, నాగార్జున్, శ్రీకాంత్, దాసు, హరి, వెంకటేష్, లక్షణ్, జీవన్, పవన్, అజయ్, సాయి, వంశీ, శ్రీనాద్, సైదులు, నాని, అఖిల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి..




ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య: ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో సిపిఐ(ఎంఎల్)ఎన్డీఆర్ కార్యాలయంలో పి డి ఎస్ సంస్థ స్థాపకుడు,ఉస్మానియా యూనివర్సిటీ గోల్డ్ మెడలిస్టు కామ్రేడ్ జార్జి రెడ్డి 54వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పిడిఎస్యు ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ నాయకులు పంగ అంజయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి మాట్లాడుతూ ఉస్మానియ యూనివర్సిటీలో పిజి చదువుతున్న కాలంలో మతోన్మాదులు చేస్తున్న గుండాయి జానికి వ్యతిరేకంగా కామ్రేడ్ జార్జిరెడ్డి దృఢంగా నిలబడి క్యాంపస్ ను చైతన్యపరిచాడు, ప్రగతిశీల భావాలతో తన మేధస్సుతో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థగా పిడిఎస్యు స్థాపించాడు. యూనివర్సిటీ సైన్యం తనవెంట కదిలింది, ఎన్నికల్లో కామ్రేడ్ జార్జి రెడ్డి గెలుస్తాడని భావించిన మతోన్మాద గుండాలు కామ్రేడ్ జార్జిరెడ్డిని 1972 ఏప్రిల్ 14వ తేదీన మాటుకాసి కత్తులతో పొడిచి చంపారని తెలిపారు. కామ్రేడ్ జార్జిరెడ్డిని భౌతికంగా నిర్మూలించారే తప్ప ఆయన ఉద్యమ స్ఫూర్తిని,ఆయన ధైర్య సాహసాలను,విద్యార్థుల్లో ఆయనపై ఉన్న అభిప్రాయాన్ని రూపుమాపలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ యు జిల్లా నాయకులు పి సునీల్, జీ విద్యాసాగర్,ఏ రమేష్ మాజీ పిడిఎస్ యు నాయకులు ఎం గణేష్, పి సాయిలు,జి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ వంగపల్లి కి ఆహ్వాన పత్రిక అందజేసిన DSR ఫౌండేషన్ సభ్యులు..

**ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య..** : హాజరైన NHRACCCI జాతీయ కోఆర్డినేటర్ సామా శ్రీధర్మే నెల రెండవ తారీకు శనివారం హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో డి.ఎస్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరగబోయే ఉత్తమ ప్రతిభ పురస్కారాల కార్యక్రమానికి రావలసిందిగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్త (చీఎ=ూజజ-జ× )ఎన్. హెచ్. ఆర్ .ఏ.పి. సి .సి. ఐ.జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి మరియు లింకలపల్లి శ్రీనివాస్ లకు కాచారం కైలాసపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. డి.ఎస్.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు శ్రవణ్ ఆచార్య, సామ ప్రశాంతి, లత మరియు టైగర్ శకుంతల. ఈ సందర్భంగా డాక్టర్ వంగపల్లి మాట్లాడుతూ పలు రంగాలలో ఉత్తమ సేవలు అందించిన వారిని గుర్తించి వారినీ సమాజంలో గౌరవం పెంచే విధంగా ఉత్తమ ప్రతిభా పురస్కారాలను అందజేయాలని ముందుకు వచ్చిన ఫౌండేషన్ సభ్యులను అభినందిస్తూ ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య , ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ , స్త్రీ శ్రీ సంక్షేమ శాఖ చైర్మన్ బండ్రు శోభారాణి , టి పి సి సి జనరల్ సెక్రటరీ ఉప్పల శ్రీనివాస్ గుప్తా , ఐవీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బా చంద్రశేఖర్ , హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ నేత , ఎల్వీ సేవా వేదిక చైర్మన్ ఎల్వీ కుమార్ , వాత్సల్య ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ , కొత్తపేట శ్రీ కనకదుర్గమ్మ దేవాలయ డైరెక్టర్ బీచ జయశ్రీ రవికుమార్ తో పాటు ఎందరో అతిరథ మహారదుల ఆధ్వర్యంలో జరగబోయే ఈ కార్యక్రమానికి పలువురు సేవ తత్పరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరారు.

## సామాజిక న్యాయం ఆర్థిక సమానత్వం సాధించినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళి...

### ఎంఏ ఇక్బాల్ సిపిఎం జిల్లా నాయకులు...




**ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య:** మంగళవారం రోజున ఆలేరు బస్టాండ్ వద్ద అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితంలో అనేక అవమానాలను చిత్కారాలను అణిచివేతను సైతం ఎదుర్కొని ధైర్యంతో ముందుకు సాగి తన జీవితం తన కోసమే కాదు భారతదేశంలో సామాజిక అణిచివేతకు గురవుతున్న కోట్లాదిమంది ప్రజల జీవితాలలో వెలుగులు నింపడం కోసం తన జీవితాన్ని దివిటీగా మలిచిన మహోన్నత విజ్ఞాన శిఖరం అని అన్నారు నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మనువాద సిద్ధాంతాన్ని ప్రజలపై రుద్దుతూ ప్రజలను తిరిగి బానిసలుగా చేస్తున్న బిజెపి ప్రభుత్వం యొక్క వైఖరిని తిప్పి కొట్టాలని అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కులమతాలు తేడా లేకుండా మత విభేదాలు లేకుండా అందరం కలిసికట్టుగా రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా దేశంలోని దళితులు బీసీలు మైనార్టీలను చూస్తున్న పెత్తందారీ వర్గాలను కట్టడి చేయడంలో భారత రాజ్యాంగం పేదలందరికీ తోడుగా నిలిచిందని దీన్ని జీర్ణించుకోలేని కొన్ని మతతత్వ శక్తులు రాజ్యాంగం పైన అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వద్దేమాన్ బాలరాజు, తాళ్లపల్లి గణేష్ ,బొప్పిడి యాదగిరి ,గనగాని మల్లేష్ గౌడ్ కాసుల నరేష్ ,ఎండి మతిన్ ,మద్దెల కుమార్, ఖలీల్, ఎండి అఖిల్ యాసారపు ప్రసాద్ ,ఘనగాని రాజు ,బర్ల సిద్దులు ,రాచర్ల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



## బీఎస్పీ ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఖమ్మం( ప్రభాత సూర్య ప్రతినిధి ):** బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి సెంటర్లో బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి మండల ఇన్చార్జ్ ఉడుము నరసింహారావు మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు లు పాల్గొని అంబేద్కర్ ఆశ సాధనకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కెవి రెడ్డి ఏటుకూరి రామారావు గుడవర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈ ఎల్ వి భాస్కర్




**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలగుజ్జ గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఈ ఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈ ఎల్ వి భాస్కర్, అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో భాగంగా గుజ్జ గ్రామంలో అంబేద్కర్ కి నివాళులు అర్పించి గుజ్జ గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరిస్తానని సర్పంచ్ పాలకవర్గానికి అన్ని విధాలుగా నేను అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది,గతంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు ఇరుగుదిండ్ల శ్రీనివాస్,భాస్కర్ అన్న సహకారం మరువలేనిది అని గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర కవితా సైదులు, ఉప సర్పంచ్ ఎలిజాల శ్రీను, ఎర్ర వెంకటేష్, యాదవ రెడ్డి, చాడా నరసింహ, పగిళ్ల శ్రీకాంత్, ఎర్ర శ్రీశైలం,ఎర్ర సాయికుమార్, ఎర్ర హరి, చాడ శ్రీను, నల్ల రామకృష్ణ, చాపల సందీప్, బర్ల రాజు, , నాగేష్, దోటి రాములు, ఎర్ర అనిత, మౌనిక, హనుమాయమ్మ, సంతోష, గ్రామస్తులు ,యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు



## మాడుగుల పల్లి పత్రిక విలేకరుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జేయంతి

**ప్రభాత సూర్య మాడుగుల పల్లి (ఏప్రిల్ 14)ప్రతినిధి :** మాడుగుల పల్లి మండల కేంద్రంలో పత్రిక విలేకరుల ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విలేకర్లు రవి రాంబాబు సైదులు శ్రీనివాస్ భరత్ సిహెచ్ సైదులు సురేందర్ శ్రవణం జానయ్య తిరుమలేష్ వద్ది రామకృష్ణ దర్శనం శీను నాగరాజు పాల్గొన్నారు

## ఆలేరు కోర్టు ప్రాంగణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు.. .



ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జడ్జి, బార్ అధ్యక్షుడు. భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని మంగళవారం ఆలేరు పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో జడ్జి ఆర్ అజయ్ కుమార్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, చిన్నతనంలోనే వివక్షకు గురైన ధైర్యంతో ఉన్నత స్థాయికి చేరుకొని అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు భారత రాజ్యాంగాన్ని నిర్మించి రాజ్యాంగ పలాలు అన్ని వర్గాలకు అందించేందుకు తీవ్రంగా కృషి చేశాడని, ప్రపంచంలో మన దేశం నేడు అగ్రగామిగా ఉందంటే దానికి అంబేద్కర్ చలవే అని అన్నారు. ఆయన ఆశయాలను మనము కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కేవీ ప్రసాద్, ఉపాధ్యక్షుడు రావుల రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోటకూరి రాజు, సీనియర్ న్యాయవాదులు సీసా శ్రీనివాస్, భీమ గాని శ్రీనివాస్ గౌడ్, వంగరి శివకుమార్, గ్యార పోశెట్టి, పి రవికుమార్, సంపత్, సామల రమేష్, మొరిగాడి కిష్టయ్య, పి పి పద్మ, కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.



## సిద్ధిక్‌నగర్‌లో 'అరైవ్ అలైవ్' రోడ్ సేఫ్టీ కార్యక్రమం...

**మాదాపూర్ ప్రభాత సూర్య :** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మాధాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్ధిక్‌నగర్‌లో 'అరైవ్ అలైవ్' పేరుతో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ రంజన్ రతన్ కుమార్, ఏడీసీపీ హనుమంతరావు, డీఐ విజయ్, ఎస్‌హెచ్‌ఓ శ్రీధర్ కుమార్, ఎస్సైలు రాంబాబు, రాములు, వెంకట రమణ, టీవీ రావు, జీవేందర్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించడం, లేన్ క్రమశిక్షణ, పాదచారుల భద్రత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ పెద్దలు విన్నవించిన ట్రాఫిక్ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా అయ్యప్ప అలంకరణ పూజ..



**ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య :** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం రోజున శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి జన్మదినం మరియు విష్ణు ఫెస్టివల్ సందర్భంగా స్థానిక రంగనాయక స్వామి ఆలయంలో సత్యం గురుస్వామి అయ్యప్ప సేవా సన్నిధానం స్వాములు అయ్యప్ప స్వామి వారికి అభిషేకం మరియు అలంకరణ పూజ చేశారు. మహా పడిపూజ మహోత్సవం అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. మరియు అన్నప్రసాద చేపట్టారు. ఈ కార్యక్రమంలో రంగనాయక స్వామి ఆలయ అర్చకులు మంగళగిరి శేషగిరి పంతులు మరియు వరద రాజు పంతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గురు స్వాములు సోమయ్య, సందీప్ , ఎలుగల చంద్రమౌళి, దూడల యాదగిరి,చిన్న సందీప్, జూకంటి కృష్ణ, రాజేష్ స్వామి, విష్ణు, బ్రహ్మచారి ,సాయి ,రవి నాయక్, బిల్దే కాశీనాథ్, చెన్న రాజేష్ , యాదగిరి, శ్రీశైలం, రామాంజనేయులు ,మరియు సన్నిధాన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారపు ప్రత్యేక పూజలు..



**ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య:** ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్న... యంబ నరసింహులు యాదాద్రి భువనగిరి జిల్లా కైలాసపురం కాచారం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ,వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఆలేరు పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు యాదాద్రి భువనగిరి జిల్లా సాక్షి దినపత్రిక జిల్లా స్టాపర్ యంబ నరసింహులు కుటుంబ సమేతముగా పాల్గొని అమ్మవారికి చీరే సారే సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి యంబ నరసింహులు దంపతులను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేసి వారి కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. అలాగే ఉప్పల్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ నాగులూరి అశోక్ సుజాత లోక కళ్యానార్థం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతమును చేసి ప్రసాద పంపిణీ చేసిన అనంతరం పూజా కార్యక్రమాలకు హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదాంబ, భారతి ,రోజా, రమ్యశ్రీ వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్నీకి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య. కౌన్సిలర్లు పాకాల మౌనిక హరీష్ ,యాట శివ. బీజని మధు కళ్యాణి. ఆడెపు బాలస్వామి, మాదాన్ని ఫిలిప్స్, పాశికంటి శ్రీనివాస్, బేతి రాములు, జింకల రామకృష్ణ యాదవ్ ,గిరిరాజు వెంకటయ్య ,ఎండి ఫయాజ్, సీస సత్తయ్య గౌడ్, టింకు తదితరులు పాల్గొన్నారు.



# జై భీమ్ నినాదాలతో మార్మోగిన సాగర్ రోడ్డు





మిర్యాలగూడ ఏప్రిల్ 14:-( ప్రభాత సూర్య) భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ?భారీ ర్యాలీ నిర్వహించి నివాళులర్పించి ప్రజాప్రయోజన కార్యక్రమం నిర్వహించారు.?స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి సాగర్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే బిఎల్ఆర్, డిసిసి పున్న కైలాష్ నేత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జై భీమ్ నినాదాలతో సాగర్ రోడ్డు మార్మోగింది. సభలో పాల్గొన్న ముఖ్య నేతలు – ప్రసంగాలు నివాళులర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య నాయకులు పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన అందించిన రాజ్యాంగం వల్లే నేడు అణగారిన వర్గాలకు రాజకీయ అధికారం దక్కుతుందని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ అభివృద్ధిలో అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తామని, సామాజిక సమానత్వం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతంతో పాటు, అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని డిసిసి పున్న కైలాష్ నేత వివరించారు. బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదురుగా న్యాయభోజ్ సహ పంక్తి భోజనాలు, ఉచిత బ్లడ్ బ్యాంకు కోసం రక్తదానం నిర్వహించారు. అదేవిధంగా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో వేసవిలో ఉచిత పెరుగన్నం కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త డాక్టర్ జె. రాజు, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, కాంగ్రెస్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్,మున్సిపల్ చైర్మన్ ?చిలుకూరి సుధ బాలకృష్ణ, వైస్ చైర్మన్ ?గుడిపాటి శిరీష నవీన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు, కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్ 14(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ సమానత్వం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ కోసం చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి మార్గదర్శకమని



పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్ ఆలోచనలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత అంబేద్కర్ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీ నాయకులు, అంబేద్కర్ సంఘం కమిటీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు వద్ద కంటైనర్ దొంగతనం కేసు ఛేదించిన పోలీసులు

**24 గంటల్లో సుమారు కోటి రూపాయలు విలువైన బాబా పాన్ మసాలా సరుకు రికవరీ**






**ఆలేరు, ఏప్రిల్ 14 ప్రభాత సూర్య.:** న్యూఢిల్లీ ప్రాంతానికి చెందిన వినోద్ ఉపాధ్యాయ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాబా పాన్ మసాలా లోడ్‌తో హైదరాబాద్‌కు వస్తున్న ట్రక్కు కంటైనర్ ఆలేరు పరిసరాల్లో దొంగతనానికి గురైన ఘటనను ఆలేరు పోలీసులు వేగంగా ఛేదించారు. కేవలం 24 గంటల్లోనే మొత్తం సరుకును రికవరీ చేసి నిందితులను గుర్తించారు. ఈ సందర్భంగా ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌హెచ్‌ఓ యాలాద్రి వివరాలు వెల్లడించారు. నోయిడా--న్యూఢిల్లీ సమీప ప్రాంతం నుంచి బయలుదేరిన కంటైనర్ హైదరాబాద్‌లో డెలివరీ కోసం వస్తుండగా, మార్గమధ్యంలో ఆలేరు ప్రాంతంలో దొంగతనానికి గురైనట్లు వినోద్ ఉపాధ్యాయ ఇచ్చిన ఫిర్యాదుమేరకువిచారణ లో భాగంగా కంటైనర్ డ్రైవర్ సద్దాం (హర్యానా రాష్ట్రానికి చెందిన వ్యక్తి) ముందుగానే పథకం ప్రకారం దొంగతనానికి పాల్పడినట్లు బయటపడింది. హైదరాబాద్‌లో ఉన్న తన స్నేహితుడు సిరాజ్‌ను సంప్రదించి ఆలేరు ప్రాంతానికి పిలిపించుకుని, హైవే పక్కన ఉన్న క్రషర్ ప్రాంతంలో సరుకు ను వేరే వాహనంలో తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. కాచిగూడ రైల్వే స్టేషన్ సమీపంలో నిన్న ఉదయం 8 గంటల సమయంలో వచ్చిన సమాచారం ఆధారంగా అక్కడికి వెళ్లి సరుకు మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో సుమారు 2003 ప్యాకెట్లకు సుమారు కోటి రూపాయలు ఉన్నట్లు ఉన్న రికార్డులు, చట్టబద్ధ బిల్లులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో ఎస్సై వినయ్ కుమార్ , పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేసి కేవలం 24 గంటల్లోనే కేసును ఛేదించడం విశేషమని ఎస్‌హెచ్‌ఓ యాలాద్రి పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో డాక్టర్ అంబేద్కర్ జయంతి

### భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన బి ఆర్ఎస్ శ్రేణులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పట్టణంలోని రెడ్డి కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి వందలాది మంది కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. జై భీమ్, జై భారత్, జై తెలంగాణ నినాదాలతో పురవీధులలో ర్యాలీ చేశారు. సాగర్ రోడ్డు అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం చర్చి రోడ్డు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు నల్లమోతు సిద్ధార్థ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కుల రహిత సమాజం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన కృషి చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సంస్థాన్ లో ఘనంగా డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14(ప్రభాత సూర్య): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డా. బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డా. బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ రోషన్ అధ్యక్షత వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా



విచ్చేసిన గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. రాజ్యాంగ రూపశిల్పిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి, సామాజిక న్యాయం పట్ల ఆయనకున్న అంకితభావాన్ని వివరించారు.?ఈ కార్యక్రమం లో అంబేద్కర్ సంఘం నాయకులు ధరణి సాయిలు, బల్లెం రామస్వామి, మందుగుల బాలకృష్ణ, మహేశ్వరం స్వామి, గుండమల్ల రమేష్, కట్ట కృష్ణ, గుండమల కృష్ణయ్య, కట్ట బౌరేష్, మందుగుల శ్రీనివాస్, మహేశ్వరం సంజీవ,గుండమల్ల లింగస్వామి, ఏము యాదయ్య,ఈసం శివకుమార్, నరేష్ ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. ?మాజీ ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ ఎర్పుల అంజమ్మ,మహ్మదబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య,దుబ్బాక బాస్కర్ ,చిలువేరు అంజయ్య, గనం నర్సింహ్మా దళిత బహుజన సంఘం నాయకులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమాలతోనే దేశానికి భద్రత: మీనంపల్లి కిషన్ రావు

- విద్యతోనే సమానత్వ సమాజ నిర్మాణం
- అంబేద్కర్ ఆశయాలే యువతకు దిశానిర్దేశం
- సామాజిక చైతన్యం--దేశ భద్రతకు బలమైన పునాది
- చదువు, ఉద్యమాలతోనే బహుజన అభ్యున్నతి
- యువతలో క్రమశిక్షణ--విజయానికి కీలకం
- పేద విద్యార్థులకు విద్యా అవకాశాలు విస్తరించాలి
- మొబైల్ వ్యసనానికి దూరంగా విద్యపై దృష్టి అవసరం
- విద్య ద్వారానే ఆర్థిక స్వావలంబన సాధ్యం
- విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు బలమైన పునాది
- రిజర్వేషన్లపై అవగాహన సమాజానికి అవసరం
- తప్పుడు ప్రచారంపై యువత అప్రమత్తంగా ఉండాలి
- ముచ్చర్ల సభలో సీనియర్ జర్నలిస్టు ముక్కగల్ల యాదన్న



**ప్రభాత సూర్య నరసాపూర్ఏప్రిల్ 14:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చదువు తో పాటు సామాజిక ఉద్యమాలు కూడా సమానంగా అవసరమని, అవే భవిష్యత్తులో దేశ భద్రతకు బలమైన పునాది అవుతాయని సామాజిక కార్యకర్త, తుర్కల ఖానాపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు మీనంపల్లి కిషన్ రావు పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, నీలి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో కిషన్ రావు మాట్లాడుతూ... కుల వివక్ష, అంటరానితనం తీవ్రంగా ఉన్న కాలంలోనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేసి, ఆయన సేవలను కొనియాడారు. భవిష్యత్తు తరాలు విద్యకు ప్రాధాన్యత ఇస్తూ, సామాజిక ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తేనే ఆర్థిక అభివృద్ధి, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం సాధ్యమవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు ముక్కగల్ల యాదన్న మాట్లాడుతూ... యువత మొబైల్ ఫోన్లకు అతుక్కుపోకుండా చదువుపై దృష్టి సారించాలని సూచించారు. అధిక ఫోన్ వినియోగం వల్ల కాలయాపనతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యార్థి దశలో క్రమశిక్షణతో చదివితేనే అంబేద్కర్ లాంటి మహానుభావులుగా ఎదగగలమని అన్నారు. దళిత వాడల్లో ఆర్థిక స్తోమత లేని పిల్లలను గుర్తించి సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో చేర్చాలని యువతకు పిలుపునిచ్చారు. బహుజన పిల్లలు చదువుకోవడం వల్లనే వారి జీవితాలు మారుతాయని పేర్కొన్నారు. పిల్లలు ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యలోనే చదువు ఆపకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లపై కొంత మంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని యాదన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని యువతకు సూచించారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం, బీసీలకు 27 శాతం, ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్లు ఉండగా, ఓపెన్ కేటగిరీలో ఉన్న వాటిని ఎవరు పొందుతున్నారో ఆలోచించాలని అన్నారు. రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం లేవని పేర్కొంటూ, తప్పుడు ప్రచారాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు తాలూకా పెంటేష్ అధ్యక్షత వహించగా, రత్నపురి పాలిటెక్నిక్ కళాశాల లెక్చరర్ సిహెచ్ దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీనంపల్లి సదానందం, చీమల యాదయ్య, మహ్మద్ జబ్బార్, పంచాయతీ వార్డు సభ్యులు తాలూకా మాధవి, తాలూకా సుధాకర్, మచుకూరి మల్లమ్మ, చిత్తార్ అశోక్, యువజన సంఘం నాయకులు సిహెచ్ లక్ష్మణ్, ఎర్కల రాజు, టి రాజు, టి నాగేష్, టి ఎల్లదాస్, టి నరేష్, వడ్డే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాస్టర్ మైండ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షలో ఘనవిజయం



**పెబ్బేరు ఏప్రిల్ 14ప్రభాత సూర్య :** రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షలలో పెబ్బేరు మాస్టర్ మైండ్స్ విద్యార్థులు జయభేరి మోగించారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఈ అభ్యాస్ అకాడమీ వారు ప్రతి ఏటా నిర్వహించే రామానుజన్ మ్యాథ్స్ మహోత్సవ,రామన్ సైన్స్ మహోత్సవ,బోస్ మెడికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్,ఠాగూర్ ఇంగ్లీష్ ఆప్టిట్యూడ్ టెస్ట్,కల్పనా చావ్లా క్రియేటివ్ మైండ్స్ ప్రాజెక్ట్ వర్క్,కలాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ టెస్ట్, మరియు ఆర్యభట్ట మెంటల్ ఎబిలిటీ టెస్ట్ లలో రాష్ట్రస్థాయిలో ఒకటవ,రెండవ మరియు మూడవ ర్యాంకులను పాఠశాల విద్యార్థులు సాధించారు. ఇట్టి ఈ విద్యార్థులను ఏప్రిల్ 14 వ తేదీన హైదరాబాదులోని భారతీయ విద్యా భవన్ లో నిర్వహించినటువంటి 12 వ అభ్యాస ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎస్ అయినటువంటి డాక్టర్ ఐవైఆర్ కృష్ణారావు,కిమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.వి గురువారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులను అవార్డులతో సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ డైరెక్టర్ రంగారెడ్డి మరియు కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డిని," బెస్ట్ ఒలంపియాడ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ అవార్డు"తో సత్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ లావణ్య రంగారెడ్డి మాట్లాడుతూ టాపర్లను తయారు చేసే విజయ వేదిక మాస్టర్ మైండ్స్ అని, ఇంతటి ఘన విజయానికి కారణం అయినా పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థిని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ జీవిత ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### అంబేద్కర్ ఒక సామాజిక వర్గానికి నాయకుడు కాదు అంబేద్కర్ అందరివాడు

### డీసీసీ అధ్యక్షులు,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి



**పెబ్బేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం, ఆయన స్ఫూర్తి చిరస్మరణీయమని డీసీసీ అధ్యక్షులు,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డి మాట్లాడుతూ...విద్యతోనే మనిషి అనుకున్న స్వప్నం నెరవేర్చుకోగలుగుతామన్నారు. ఆయన రాసిన రాజ్యాంగంలో ఎంతోమందికి ఎన్నో ప్రయోజనాలు కలిగాయా అని గుర్తు చేశారు. అంబేద్కర్ గొప్ప మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ సమాజంలో సమానత్వం , రాజ్యాంగ పరిరక్షణ, సమన్యాయం, విద్య ,మహిళా సాధికారత కోసం ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. అంబేద్కర్ అందరివాడని, ఒక సామాజిక వర్గానికి చెందిన నాయకుడు కాదని గుర్తు చేశారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు. అనంతరం తోమలపల్లి గ్రామంలో యువతకు క్రికెట్ కిట్టు అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ లు,కౌన్సిలర్లు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పలువురు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం బావి తరాలకు స్ఫూర్తిదాయకం.. ఆర్ ఎం జాన్ రెడ్డి



**నల్గొండ ప్రభాత సూర్య:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని ఆర్టిసి నల్లగొండ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ బస్టాండ్ లో ఎస్సీ. ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతి వేడుకలకు నల్లగొండ రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శప్రాయుడని ప్రతి ఒక్కరు వారి ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం భీమ్ రెడ్డి, డిపో మేనేజర్ రమణ, వెంకటమ్మ రీజినల్ ప్రెసిడెంట్ కొర్ర లింగ నాయక్, శ్రీహరి, అన్ని మల్ల నరసింహ, యారా చంద్రయ్య, హుస్సేన్ చంద్రమౌళి బాసాని వెంకటయ్య, శ్యాంసుందర్, రామలింగం, ఆర్ సుక్కో తదితరులు పాల్గొన్నారు.



## తుర్కపల్లి తహసిల్దార్ కార్యాలయం లో ఘనంగా డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ గారి 135 వ జయంతి.

తుర్కపల్లి ఏప్రిల్ 14 ప్రభాత సూర్య:తుర్కపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి లితహసీల్దార్ పొదిల రవి కుమార్.దత్తాయపల్లి మాజీ ఎంపిటిసి గిద్దె కరుణాకర్.లిజీపీఓ కుమార్,సర్వేయర్ శ్రీనివాస్., దొంమిటి శ్రీనివాస్,కడారు విజయకుమార్ , కోట సురేష్,భూక్యా లచ్చిరాం,జింకలా ఎల్లేష్,పట్నం శ్రీనివాస్,కొండా హరినాద్. తదితరులు పాల్గొన్నారు

## అందర్నీ ఆపదలో ఆదుకుంటా ఒకటవ వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి చంద్రశేఖర్ తేలుకుంట్ల...



ప్రభాత సూర్య చండూర్.... అందర్నీ ఆపదలో ఆదుకుంటా ఒకటవ వార్డు కౌన్సిలర్ రాజేశ్వరి చంద్రశేఖర్ తేలుకుంట్ల.... చండూర్ మున్సిపాలిటీ పరిధిలో ఈరోజు వృద్ధురాలు గడ్డం శంకరమ్మ మృతి చెందడంతో వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు ప్రతి ఒక్కరికి పేదలకు నేను అందుబాటులో ఉంటానని సేవా కార్యక్రమాలు ముందు ఉంటానని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కుమారులు గడ్డం శ్రీనివాస్. గడ్డం రవి. గడ్డం శేఖర్. ఏలే చంద్రశేఖర్. జూలూరువెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురం గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**పెబ్బేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య :** భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ యువజన సంఘం,హమాలీ సంఘం, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దింటి నందీశ్వర్,హమాలీ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి బాలస్వామి, మార్కెట్ డైరెక్టర్ పెద్దింటి రామకోటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.... ఈ సందర్భంగా ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ మాట్లాడుతూ... అంబేద్కర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామిక దేశంగా విలసిల్లడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగ నిర్మాణమే అందుకు కారణమని ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి సాగర్, కటికల ఎల్లస్వామి,దాది రాముడు,కాంగ్రెస్ నాయకులు పిట్ట నాగేంద్రం,బెరికి లక్ష్మయ్య,దారపోగు వెంకటేష్,గొడుగు పెద్ద ఎల్లస్వామి, కేశపోగు చంద్రయ్య,దేవర్ల బీసుపల్లి, పింజరి సర్వర్,దారపోగు రాజు,జగదీష్, సంధ్యపోగు రాజు, పెద్దింటి బీసన్న, బెరికి ఆంజనేయులు,మోహన్, ఎండి.సలీం తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి కొండారం అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**నల్గొండ ప్రభాత సూర్య:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకుని తిప్పర్తి మండలం గడ్డి కొండారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మైనం జీవన్ కుమార్ సారథ్యంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ న్యాయవాది దర్శనం నరసింహ మరియు గురుకుల కాలేజీ ప్రిన్సిపాల్ గాదే లింగస్వామి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని ఆయన కల్పించిన హక్కులు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపాయని కొనియాడారు ఆయన ఆశయ సాధనకు భారత పౌరులు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెన్న పాక జ్యోతి శ్యామ్ ఏర్పుల వెంకన్న పాలడుగు భూపతి మైనం శివప్రసాద్ అఖిల్ దాసరి సందీప్ గ్రామ యువకులు మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు





## ఆనంద ఉత్సవాలతో అయ్యప్ప స్వామి విష్

ప్రభాత సూర్య చండూర్: ఆనంద ఉత్సవాలతో అయ్యప్ప స్వామి విష్ సంబరాలు... చండూర్ అయ్యప్ప దేవాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి విష్ యు ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది . భారీగా జన సందోహంతో ఊరేగింపు మరియు ఆనందోత్సవాలతో భజన గానాలతో అయ్యప్ప భక్తులు జరుపుకోవడం జరిగింది అదేవిధంగా నవంబర్ 16 తేదీన జరిగే అయ్యప్ప ప్రతిష్టాపన కార్యక్రమంలో ప్రజలందరూ కూడా తమ వంతు సహాయంగా విగ్రహానికి ఒక 1000రూపాయల వరకు కలిపి చేతులు కలపాలని అందరి చేతులతోనే అయ్యప్ప స్వామి విగ్రహం ఉండాలని పేర్కొన్నారు అందరి సహకారంతోనే త్వరితగతిన పూర్తిచేద్దామని పేర్కొన్నారు దేవాలయంలో ఈరోజు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు

## అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించిన కేశవులు




**నల్గొండ ప్రభాత సూర్య :** భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాలకు మార్గదర్శి అని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ తెలిపారు. డా. బీఆర్ అంబేద్కర్ జయంతి నీ పురస్కరించుకుని మంగళవారం నల్లగొండలోని డీ ఈ ఓ కార్యాలయం ఎదురుగా ఉన్న డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాసి పేద వర్గాలకు న్యాయం చేశారని చెప్పారు. మేధావి అయిన అంబేద్కర్ దార్శనికత, దూరదృష్టి వల్లే భారతదేశం ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందింది అని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోముల క్రాంతి యాదవ్, యాదయ్య సదాలక్ష్మి, శ్రీను , కోటేషూ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్నీకి నివాళులర్పించిన ఏడో వాడు కౌన్సిలర్..



**ఆలేరు ఏప్రిల్ 14 ప్రభాత సూర్య:** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఏడో వార్డు కౌన్సిలర్ బొట్ల సంపత్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కంతుల శంకర్, వడ్డేమాన్ నరేందర్, బింగి భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంకల్ప్ హై స్కూల్లో పదవ తరగతి విద్యార్థుల ఫేర్వెల్ డే

### పాల్గొన్న కరస్పాండెంట్ పూర్ణ వ్యాస్




**నల్గొండ ప్రభాత సూర్య :** నల్గొండ నగరంలోని వివేకానంద నగర్ సంకల్ప్ హై స్కూల్ ఫేర్వెల్ డే కార్యక్రమం మంగళవారం పెద్ద ఎత్తున నిర్వహించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పూర్ణ వ్యాస్ మాట్లాడుతూ, నల్గొండ పట్టణంలో గత పది సంవత్సరాలుగా ఐఐటి ఫౌండేషన్ తో సంకల్ప స్కూల్ అంచలంచలుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చి దిద్దుతుందని అన్నారు. అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ తో పాఠశాల ఎంతో పేరు తెచ్చుకుందని తెలిపారు. ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ డే కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. విద్యార్థులు కుటుంబ సభ్యులుగా కలిసి 10 సంవత్సరాలు పాఠశాలలో భాగం కావడం జరిగిందని అన్నారు. పై చదువులకు వెళుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వారితో ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేనిదని భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ మనోజ్,దయాకర్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో డాక్టర్ అంబేద్కర్ జయంతి

### భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన బి ఆర్ఎస్ శ్రేణులు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 14:-( ప్రభాత సూర్య):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.పట్టణంలోని రెడ్డి కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి వందలాది మంది కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. జై భీమ్, జై భారత్, జై తెలంగాణ నినాదాలతో పురవీధులలో ర్యాలీ చేశారు. సాగర్ రోడ్డు అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం చర్చి రోడ్డు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు నల్లమోతు సిద్ధార్థ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అద్భుత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. కుల రహిత సమాజం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన కృషి చిరస్మరణీయమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి



మిర్యాలగూడ ఏప్రిల్ 14:-( ప్రభాత సూర్య): అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని సర్వ శిక్ష అభియాన్ జిల్లా ఫైనాన్స్ మేనేజర్ మాలోత్ బాలాజీ నాయక్, మండల విద్యాధికారులు దీరవత్ ధర్మానాయక్, వెంకన్ననాయక్, లక్ష్మణ్ నాయక్ లు తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేద ప్రజల అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన అంబేద్కర్ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడిగా అన్ని వర్గాల సంక్షేమాన్ని రాజ్యాంగంలో పొందుపరిచిన మహానేత అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలునాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్, భాషానాయక్, సేవ్యా నాయక్, వెంకట్రామ్ నాయక్, తావుర్యా నాయక్, సీనియర్ జర్నలిస్టులు ఖాజాహమీదుద్దీన్, ఎండి.అస్లాం, నాగయ్య, సైదానాయక్ పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**నల్గొండ ప్రభాత సూర్య:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని దశరథ, బాలరాజు లు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా దశరథ మాట్లాడుతూ అణగారిన వర్గాల న్యాయం కోసం స్వేచ్ఛ సమానత్వం కోసం అంబేద్కర్ అహర్నిశలు కష్టపడి పని చేశారని, వారి జీవనపర్యంతం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసమే పాటుపడారని ఆయన అన్నారు. భారత ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అందాలని భిన్న వర్గాల, భిన్న మతాల, భిన్న కులాల, జాతుల ప్రజలందరికీ న్యాయాన్ని అందించే రాజ్యాంగాన్ని రచించారని ఆయన తెలిపారు.

# మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



మిర్యాలగూడ ఏప్రిల్ 14:-?( ప్రభాత సూర్య): మిర్యాలగూడ స్థానిక కోర్టు సముదాయంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అలుగుబెల్లి భూపతిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ సిహెచ్ పద్మయ్య, న్యాయవాదులు పుట్లూరు పుల్లారెడ్డి, మాలి ఉమాశంకర్ రెడ్డి, మేక కుమార్ రెడ్డి, జంగిలి ఎల్లయ్య, ఇసరం కరుణాకర్, ఎండి.ఇబ్రహీం, కందిబండ శ్రీనివాస్, రాయారపు భాస్కర్, డి రాజశేఖర్ నాయక్, ఓలేటి రాము, పెద్దమాం కిరణ్, బంటు మహేష్, మాతంగి సైదులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి సత్యనారాయణ, న్యాయవాదులు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని మనకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు దేశంలోని సామాన్య పౌరులకు సైతం సమాన హక్కులు లభిస్తున్నాయని కొనియాడారు. అంబేద్కర్ స్వయంగా గొప్ప న్యాయవాది అని,ఆయన చూపిన బాటలో నడుస్తూ పేదలకు, అణగారిన వర్గాలకు న్యాయం అందించడమే ఆయనకు నిజమైన నివాళులన్నారు.కుల మతాలకు అతీతంగా సమసమాజ స్థాపనకై ఆయన కృషి చిరస్మరణీయమని, దేశ ప్రగతిలో ఆయన ఆలోచనలు నేటికీ దిక్సూచిగా ఉన్నాయన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలే యువతకు దిశ నిర్దేశం

### విద్యతోనే సమాజంలో గుర్తింపు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్ యాదవ్



మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించారు మెదక్ జిల్లా బిజెపి నాయకులు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్ యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ అమూల్యమైన సేవలను గుర్తు చేసుకోవడం ప్రతి భారతీయుడి కర్తవ్యం అని ఆయన కొనియాడారు. ఆయన కేవలం రాజ్యాంగ శిల్పి మాత్రమే కాదు సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాటం చేసిన నాయకుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన అన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను లోతుగా అధ్యయనం చేసి భారతదేశానికి స్వేచ్ఛ సమానత్వం న్యాయం అనే విలువలపై ఆధారపడిన మహత్తరమైన రాజ్యాంగాన్ని మన దేశానికి అందించిన గొప్ప మహనీయుడని ఆయన అన్నారు. అణగారిన వర్గాలకు హక్కులు కల్పిస్తూ ప్రతి పౌరుడికి గౌరవప్రదమైన జీవితం కలగాలని ఆయన కలలు అన్నారు. కుల వ్యవస్థనే సామాజిక వ్యాధిని నిర్మూలించేందుకు ఆయన చేసిన పోరాటం చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. అన్యాయానికి ఎదురొడ్డి సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి ఎన్నో ఉద్యమాలు నడిపి తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.అంబేద్కర్ గారి ఆశయాలు, ఆలోచనలు నేటి మన సమాజానికి మార్గదర్శాలని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సౌభ్రాతృత్వం న్యాయం అనే విలువలను పాటించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారము అవుతామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## పుట్టపాకలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 14(ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని పుట్టపాక చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన గ్రామ సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బండమీది కిరణ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి మెరుగు సత్యం వార్డుమెంబర్లు గంగదేవి విజయలక్ష్మి స్వామి పిట్ట హరిత రామచంద్రం గజం రమేష్ గూడెల్లి మమత బాలరాజు చిలుకూరి రేణుక సైదులు నెల్లికంటి హేమలత శ్రీశైలం ఆడెపు సురేష్ కుమార్ పిట్ట పెంటయ్య జెల్ల మార్కండేయ చెన్నోజు బ్రహ్మాచారి పద్మశాలి సంఘం అధ్యక్షులు గజం సత్యనారాయణ కార్యదర్శి పగిడిమర్రి భావనాఋషి గంజి వెంకటేశ్వర్లు పిట్ట కృష్ణ, సుక్క ఆనంద్ ఏర్పుల అర్జున్ సుక్క శంకర్ ఈదుల ముత్యాలు బొల్లెపెల్లి లక్ష్మణ్,బట్టు విజయ్ కుమార్ బండమీది లింగస్వామి గజం శ్రీకాంత్ గూడ పవన్ చిలుకూరి ముత్యాలు గజం వెంకటేశం బొల్లెపెల్లి గణేష్ గంజి రాము గుజ్జరి వెంకటేశం మహిళలు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.